విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 75 | శుక్రవారం, అక్టోబర్ 11, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

అస్తవ్యస్త విధానాలతో కాంగ్రెస్ పాలన

బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కారు

కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు: కిషన్‌రెడ్డి

అది పరిహారం కాదు.. పరిహాసం: కేటీఆర్

ఆదాయం లీకేజీని అరికట్టండి!

ఇసుక పక్కదారి పట్టకుండా రీచ్‌లలో కెమెరాలు

ప్రజలపై భారం పడకుండావసూళ్లు పెరగాలి

పరిశ్రమలకు వాడని ప్రభుత్వ భూములు వెనక్కి

స్వగృహ ఇళ్ల అమ్మకాలపై తొందరగా నిర్ణయం

శాఖలు సమన్వయంతో రాబడి పెంచాలి

అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్ర ఖజానా ఆదాయం పెంచే మార్గాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో ఆ దిశగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. గనుల ఆదాయం పెంచడం, ఇసుక అక్రమాలను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం జమయ్యేలా చూడటం, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు అమ్మడం, వాణిజ్య పన్నుల్లో ఎగవేతలను అరికట్టడం, పరిశ్రమలకు ఉపయోగించని ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవడం తదితర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచాలని ప్రా?థమికంగా నిర్ధారణకు వచ్చింది. ఆదాయ పెంపు మార్గాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం కీలక శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఆర్థిక, వాణిజ్య పన్నులు, గనులు, పురపాలక, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రీచ్‌ల నుంచి వెళ్తున్న ఇసుక పక్కదారి పట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని

(మిగతా 2వ పేజీలో)

పట్నం వదిలి.. పల్లెబాట

చౌటుప్పల్‌లో హైదరాబాద్ విజయవాడ జాతీయరహదారిపై బారులు తీరిన వాహనాలు

జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

చౌటుప్పల్ రూరల్, చౌటుప్పల్ టౌన్, అక్టోబరు 10: సద్దుల బతుకమ్మ దసరా పండుగ నేపథ్యంలో ప్రజలు గురువారం పట్టణం నుంచి పల్లెబాట పట్టారు. హైదరాబాద్ నుంచి ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు వివిధ వాహనాలలో సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. విజయదశమి పండుగకు ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరి వెళుతుండటంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి సందడిగా మారింది. వందలాది వాహనాలు జాతీయరహదారి గుంగా బారులుతీరి వెళ్లాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోల్లో ప్రజలు

(మిగతా 2వ పేజీలో)

కొండా సురేఖకు సమన్లు!

నాగార్జున కేసులో విచారణకు రావాలి

23న వచ్చి వివరణ ఇవ్వాలి: నాంపల్లి కోర్టు

సురేఖపై కేటీఆర్ క్రిమినల్ పరువునష్టం దావా

వ్యక్తిత్వ హననానికి ప్రయత్నించారని ఫిర్యాదు

హైదరాబాద్, అక్టోబరు 10 : మంత్రి కొండా సురేఖపై సినీ హీరో అక్కినేని నాగార్జున వేసిన క్రిమినల్ పరువు నష్టం దావా కేసులో ఆమెకు న్యాయస్థానం సమన్లు ఇచ్చింది. గురువారం నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో రెండో సాక్షి మెట్ల వెంకటేశ్వర్ కొండా సురేఖ వ్యాఖ్యలకు సంబంధించి వాంగ్మూలం ఇచ్చారు. అంతకుముందు నాగార్జున, సుప్రియ ఇచ్చిన వాంగ్మూలాలను కూడా పరిశీలించిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖను ఈ నెల 23న కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను 23వ తేదీకి వాయిదా వేసింది. మరో వైపు ఇవే వ్యాఖ్యలకు సంబంధించి కొండా సురేఖపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాంపల్లి కోర్టులో గురువారం క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు వచ్చే సోమవారం విచారణకు వచ్చే అవకాశముంది. సినీ నటులు నాగ చైతన్య, సమంత విడాకులకు తానే కారణమంటూ సురేఖ చేసిన వ్యాఖ్యలు తన వ్యక్తిగత ప్రతిష్ఠకు నష్టం చేకూర్చాయని కేటీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పని చేసిన తనపై సురేఖ నిరాధారమైన విమర్శలు చేసి

(మిగతా 2వ పేజీలో)

టాటాకు వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా అంత్యక్రియలు.. 21 సార్లు తుపాకులు పేల్చి పోలీసుల గౌరవ వందనం

అమిత్ షా, చంద్రబాబు, పవార్, సచిన్,అంబానీ, బిర్లా తదితరుల నివాళి

వేలాదిగా తరలివచ్చిన సామాన్యులు.. హిందు, ముస్లిం, క్రైస్తవ, సిక్కు గురువుల ప్రార్థనలు

పార్శీ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారాలు.. ఒక రోజు సంతాప దినంప్రకటించిన 6 రాష్ట్రాల ప్రభుత్వాలు

ముంబై, అక్టోబరు 10: ప్రజలు మెచ్చిన దిగ్గజ పారిశ్రామికవేత్త.. టాటా గ్రూప్ గౌరవ అధ్యక్షుడు.. రతన్ టాటా అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ లాంఛనాలతో, ముంబైలోని వర్లీ దహనవాటికలో జరిగాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరో మంత్రి పియూష్ గోయల్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, ఏపీ సీఎం చంద్రబాబు సహా ఎందరో ప్రముఖులు అంత్యక్రియలకు హాజరై రతన్ టాటాకు నివాళులర్పించారు. తన దాతృత్వ గుణంతో అందరి మన్ననలూ చూరగొన్న ఆ వితరణశీలికి యావద్దేశంకన్నీటితో అంజలి ఘటించింది. మహారాష్ట్ర, ఝార?ండ్, గుజరాత్ సహా ఆరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆయన మృతికి నివాళిగా ఒకరోజు సంతాపదినంగా ప్రకటించాయి. అధికారిక కార్యక్రమాలను సైతం రద్దు చేశాయి. ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచిన రతన్ టాటా భౌతికకాయానికి.. నాసేసలార్లు (అంతిమ సంస్కారాలకు సంబంధించిన క్రియలు చేయించేవారు) గురువారం ఉదయాన్నే స్నానం చేయించి, తెల్లటి సుద్రేహ్ (అంగీ), నడుము చుట్టూ 'కుస్తీ (పార్శీలు పవిత్రంగా భావించే తాడు)' ధరింపజేశారు. పార్శీ పురోహితులు కొంతసేపు ప్రార్థనలు చేశారు. టాటా కుటుంబసభ్యులంతా ఆయనకు తుదినివాళులర్పించారు. ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ సహా కొందరు ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు. అనంతరం ఆయన పార్థివదేహాన్ని శవపేటికలో ఉంచి, పుష్పాలతో అలంకరించి.. కుటుంబసభ్యులు, చివరిదశలో ఆయనకు అత్యంత సన్నిహితుడైన శాంతను నాయుడు తదితరులు వెంటరాగా.. దక్షిణ ముంబైలోని

(మిగతా 2వ పేజీలో)

'స్టేట్' మారాల్సిందే!

కేటాయించిన కేడర్ స్టేట్‌లోనే పనిచేయాలి

ఏపీ, తెలంగాణ ఐఏఎస్, ఐపీఎసలకు డీవోపీటీ ఆదేశం

ఏపీకి రానున్న ఐదుగురు ఐఏఎస్, ఇద్దరు ఐపీఎసలు

ఏపీ నుంచి ముగ్గురు ఐఏఎసలు తెలంగాణకు

ఈనెల 16వ తేదీలోపు రిపోర్ట్ చేయాల్సిందే

అమరావతి, అక్టోబరు 10 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు ఐఏఎస్, ఐపీఎసలకు కేంద్ర సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ (డీవోపీటీ) షాక్ ఇచ్చింది. రాష్ట్ర విభజన సమయంలో కేటాయించిన రాష్ట్రంలోనే పనిచేయాలని, పక్క రాష్ట్రంలో విధులు కుదరదని తేల్చి చెప్పింది. ఈనెల 16వ తేదీలోపు తమ సొంత కేడర్ రాష్ట్రంలో చేరిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం... ఏపీ కేడర్‌కు కేటాయించినప్పటికీ తెలంగాణలో పని చేస్తున్న ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాట, రోనాల్డ్ రాస్, మల్లెల ప్రశాంతి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ.. ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష బిస్త్ ఏపీకి వచ్చేయనున్నారు. అలాగే... విభజన సమయంలో తెలంగాణకు కేటాయించినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న ఐఏఎసలు కె.సృజన, సీహెచ్ హరికిరణ్, శివశంకర్ లోతేటి ఏపీ నుంచి వెళ్లిపోనున్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఆలిండియా సర్వీసు అధికారులను ఇరురాష్ట్రాలకు కేటాయించారు. అయితే... ఏపీకేడర్‌కు కేటాయించిన అధికారులు కొందరు తెలంగాణలో, తెలంగాణ కేడర్‌కు కేటాయించిన అధికారులు కొందరు ఏపీలో కొనసాగుతూ వచ్చారు. 'క్యాట్' నుంచి స్టే తెచ్చుకున్నామన్న ఒకే ఒక్క కారణం చూపించి పదేళ్లకుపైగా పొరుగు రాష్ట్రాల్లో కొనసాగుతూ వస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ విషయంపై దృష్టి సారించలేదు. ఆ తర్వాత ముఖ్యమంత్రులుగా ఉన్న జగన్, కేసీఆర్ కూడా అలాగే వదిలేశారు. అయితే... క్యాట్ తీర్పును వ్యతిరేకిస్తూ

(మిగతా 2వ పేజీలో)

టాటాకు వీడ్కోలు

నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎన్‌సీపీ) ప్రాంగణానికి తరలించారు. ఉదయం 10.30 గంటల నుంచి ఆయన పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం అక్కడ ఉంచారు. హిందు, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, పార్శీ మతగురువులు పక్కపక్కనే నిలబడి.. భుజంభుజం కలిపి.. ఆయన ఆత్మశాంతి కోసం ప్రార్థనలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ తన కుటుంబంతో సహా విచ్చేసి రతన్‌టాటాకు అంజలి ఘటించారు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్, ఆదిత్యబిర్లా గ్రూపు అధిపతి కుమార్ మంగళం బిర్లా, సీనియర్ బ్యాంకర్ దీపక్ పరేఖ్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియ శూలె, ఎంఎన్ఎస చీఫ్ రాజ్ ఠాక్రే తదితర రాజకీయ, వ్యాపార ప్రముఖులు టాటా భౌతిక కాయాన్ని సందర్శించారు. ఆయన్ను తమ రోల్‌మోడల్‌గా భావించే ప్రజలు వేలాదిగా తరలివచ్చి, పొడుగాటి క్యూలైన్లలో నిలబడి, నిరీక్షించి.. జాతీయ పతాకంలో చుట్టి ఉన్న రతన్ టాటాను చివరిసారి చూసుకుని కన్నీటి నివాళులర్పించారు. జనం పోటెత్తి ఒకదశలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు పరిస్థితిని చక్కదిద్దడానికి తమ లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. సాయంత్రం 3.55 గంటల అనంతరం రతన్ టాటా పార్థివదేహాన్ని.. అక్కడికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న వర్లీ ఎలక్ట్రిక్ క్రిమెటోరియానికి తరలిస్తుండగా దారిపొడుగునా ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు.

పోలవరానికి తొలిసారి అడ్వాన్సు!

రూ.2,424.46 కోట్లు ముందస్తుగా విడుదల చేసిన కేంద్రం

రాష్ట్రానికి జలశక్తి శాఖ సమాచారం ఇందులో రీయింబర్స్‌మెంట్ 76 కోట్లు

మిగతా 2,348 కోట్లు మొదటి విడత అడ్వాన్సు!

డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఇక నిధుల ఇబ్బంది లేదు

నవంబరు నుంచి శరవేగంగా పనులు వాల్ వ్యయం రూ.990 కోట్లు

అమరావతి, అక్టోబరు 10 : పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాక తొలిసారి కేంద్రం ముందస్తుగా నిధులు విడుదల చేసింది. వచ్చే నెల నుంచి కీలక నిర్మాణ పనులను ప్రారంభించనున్న తరుణంలో రాష్ట్రానికి రూ.2,424.463 కోట్లు అడ్వాన్సుగా ఇవ్వాలని కేంద్ర జలశక్తి శాఖ నిర్ణయించింది. సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ) కింద 8000 కంటింజెన్సీ ఫండ్, 00 కంటెంజెన్సీ ఫండ్, 201 అప్రాప్రియేషన్స్ ఫ్రమ్ ది కన్సాలిడెటెడ్ ఫండ్, 00 డిఫాల్ట్ ఖాతాల్లో ఈ నిధులను జమచేయాలని బుధవారం తన అకౌంట్స్ విభాగానికి ఆదేశాలిచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు చేపట్టిన పనులకు గాను రూ.76.463 కోట్లను రీయింబర్స్‌మెంట్ కింద.. వచ్చే ఏడాది మార్చి 31 దాకా నిర్మాణ పనులు చేపట్టేందుకు రూ.2,348 కోట్లను అడ్వాన్సుగా విడుదల చేసింది. వాస్తవానికి ఇలా అడ్వాన్సుగా నిధులు ఇచ్చే విధానం కేంద్రానికి లేదు. రాష్ట్రప్రభుత్వం తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి బిల్లులు పెడితే పరిశీలించి రీయింబర్స్ చేస్తుంటుంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ముందస్తుగా నిధులివ్వాలని సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని అభ్యర్థించడంతో తొలిసారిగా పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సు రూపంలో నిధులు మంజూరు చేసింది. వాస్తవానికి పోలవరం తొలి దశ పనులకు, భూ సేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాలకు రూ.12,567 కోట్లు కావాలని జలశక్తి శాఖను రాష్ట్రం కోరింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన ఈ శాఖ ఆ మొత్తం విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖకు సిఫారసు చేసింది. ఈ సిఫారసులను ఈ ఏడాది మే నెలలో కేంద్ర కేబినెట్ ఆమోదానికి ఆర్థిక శాఖ పంపింది. కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ మొత్తంలో ఈ ఆర్థిక సంవత్సరంలో వచ్చే మార్చి నెలాఖరు వరకు ఖర్చుచేయడానికి 7,218.68 కోట్లను ముందుగా విడుదల చేయాలని రాష్ట్రం కోరింది. సదరు ప్రతిపాదనలను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) మదింపు చేసి.. ఏకంగా రూ.2,276.76 కోట్లకు కోత వేసింది. 4,941.92 కోట్లకు మాత్రమే ఆమోదిస్తూ గత నెల 30వ తేదీన జలశక్తి శాఖకు పంపింది. ఇందులో ఇప్పుడు రూ.2,424.463 కోట్లను ఆ శాఖ తొలివిడతగా విడుదల చేసింది. ఇక నవంబరు నుంచి ప్రారంభించే డయాఫ్రం వాల్ పనులకు నిధుల కొరత ఉండదని జల వనరుల శాఖ హర్షం వ్యక్తం చేస్తోంది. అడ్వాన్సుగా ఇచ్చిన రూ.2,348 కోట్లలో రూ.990 కోట్లు వాల్‌కు ఖర్చుచేయాలని భావిస్తోంది. కాగా.. పోలవరానికి విడుదల చేసే నిధుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలని జలశక్తి శాఖ రాష్ట్రాన్ని ఇప్పటికే ఆదేశించింది. కేంద్ర ప్రాయోజిత పథకం కింద పోలవరాన్ని నిర్మిస్తున్నందున ప్రత్యేక అకౌంట్‌ను ప్రారంభించేందుకు సీఎసపీ నంబర్‌ను పంపాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఆ నంబర్‌ను పంపగానే ప్రత్యేక ఖాతా తెరవనుంది.

గురుద్వారా, ఆలయాన్ని కూల్చనివ్వకండి

మూసీ రివర్‌బెడ్‌లో ఉన్నాయంటూ మార్కింగ్ అక్రమం

హైడ్రా, అధికారుల తీరు సరికాదు..హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్, అక్టోబరు 10 : గురుద్వారా, హనుమాన్ ఆలయంతో పాటు పలు ఇళ్లను కూల్చకుండా హైడ్రాను అడ్డుకోవాలంటూ హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని పేట్లబుర్జు వద్ద ఉన్న బాబా మెహర్ దాస్‌జీ గురుద్వారా, హనుమాన్ ఆలయంతోపాటు పలు ఇళ్లను కూల్చకుండా అడ్డుకోవాలని కోరుతూ గురుద్వారా, ఆలయం కేర్‌టేకర్ మహేందర్‌సింగ్ దాస్ సహా మరో 15 మంది ఈ పిటిషన్ దాఖలు చేశారు. మూసీ రివర్‌బెడ్, బఫర్‌జోన్‌లో ఉన్నాయని పేర్కొంటూ నిజాం కాలం నుంచి ఉన్న గురుద్వారా, ఆలయానికి 'ఆర్‌బీ-ఎక్స్' అని మార్కింగ్ చేసి కూల్చేస్తామని బెదిరిస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అప్పటి నిజాం కేటాయించిన 4.20 ఎకరాల్లో గురుద్వారా కొనసాగుతోందని.. దశాబ్దాలుగా ఇది ఉందని తెలిపారు. అలాగే పేట్లబుర్జు పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ సమీపంలో ఉన్న పట్టాభూముల్లోని ఇళ్లను సైతం కూల్చడానికి మునిసిపల్, రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతానికి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని, గుర్తింపును అర్థం చేసుకుని గత ప్రభుత్వాలు రివర్‌బెడ్ బయటే ఉన్నట్లు ధ్రువీకరించాయన్నారు. 90 ఏళ్ల నుంచి పేట్లబుర్జు వద్ద ఇళ్లు ఉన్నాయని.. ఇప్పుడు రివర్‌బెడ్‌లో ఉన్నాయని చెప్పి, మార్కింగ్ చేయడం అక్రమమని పేర్కొన్నారు. మూసీ రివర్ పాత రికార్డులను కోర్టుకు సమర్పించేలా ఆదేశించాలని కోరారు. కాగా, ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

దసరాకు సొంతూళ్లకు పయనం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 : దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్‌లో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. గురువారం రాత్రి 10 గంటల వరకు వెయ్యికిపైగా ప్రత్యేక బస్సులు తెలంగాణ, ఏపీ జిల్లాలకు తరలి వె ళ్లాయని అధికారులు తెలిపారు. సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికులు హైదరాబాద్‌కు తిరిగి వచ్చేందుకు వీలుగా అక్టోబరు 13, 14వ తేదీల వరకు ఈ బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రత్యేక బస్సుల్లో 50 శాతం చార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు దసరా, దీపావళి పండగల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం వేర్వేరు ప్రాంతాల నుంచి 1,400 ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. అక్టోబరు 1 నుంచి నవంబరు 30 వరకు వేర్వేరు తేదీల్లో ఈ రైళ్లు నడుస్తాయన్నారు. స్టేషన్లలో అదనపు బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

బెంగళూరు చెరువులు బాగుపడిందెలా?

పొరుగు రాష్ట్రానికి వెళ్లి పరిశీలించనున్న హైడ్రా

35 నీటి వనరుల పునరుద్ధరణ విధానంపై ఆరా

లేక్ మ్యాన్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 : మురుగుతో నిండిపోయిన, అసలు నీళ్లే లేని చెరువులను మంచి నీటి వనరులుగా ఎలా తీర్చిదిద్దారు? అని బెంగళూరుకు చెందిన లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ అడిగి తెలుసుకున్నారు. గురువారం ఆయనతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. బెంగళూరులో స్వల్ప ఖర్చుతో 35 చెరువులను బాగు చేసిన తీరును ఆనంద్ పవర్ పాయింట్ ద్వారా వివరించారు. పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి స్వచ్ఛమైన నీరు చేరే ఏర్పాట్లు, మురుగు కాల్వల నుంచే శుద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించి.. చెరువులోకి చేరే వరకు మూడు, నాలుగు దశల్లో నీరు ఉంచి శుద్ధి చేసిన తీరుపై హైడ్రా దృష్టిసారిస్తోందని రంగనాథ్ తెలిపారు. మురుగు కాల్వలకు ఇరువైపులా మొక్కలు నాటడం, చెరువుకు చేరేలోపే కొంత శుద్ధి అయ్యేలా చేయడంపై అధ్యయనం చేస్తామన్నారు. బెంగళూరు వెళ్లి చెరువులను పరిశీలించే ఆలోచన ఉందని చెప్పారు. ఆనంద్ మల్లిగవాడ్‌ను హైదరాబాద్‌కు పిలిపించి ఇక్కడ చెరువుల పునరుద్ధరణపై సహాయ సహకారాలను కోరుతామని కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు, అప్పాచెరువు, ప్రగతినగర్ ఎర్రకుంట, కూకట్‌పల్లి చెరువుల్లో కూల్చివేతల వ్యర్థాలను తొలగిస్తామన్నారు. చెరువుల పరిసరాల్లో నివిసిస్తున్న కాలనీ, బస్తీ వాసులు, స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి పునరుద్ధరిస్తామన్నారు.

ఆదాయం వీకేజీని అరికట్టండి!

సీఎం ఆదేశించారు. గనుల శాఖకు సంబంధించి రాయల్టీలు, లీజుల వసూలు, కొత్త గనుల అనుమతులు, నూతన ఆదాయ మార్గాలపై చర్చించారు. కాగా, రాజీవ్ స్వగృహకు సంబంధించిన ఫ్లాట్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నాయని సమావేశంలో అధికారులు తెలిపారు. వీటన్నిటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు పూర్తి అయ్యాయని, కొన్నిచోట్ల మాత్రమే కొంత శాతం పనులు మిగిలి ఉన్నాయని, తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయవచ్చని వివరించారు. వీటిని విక్రయిస్తే దాదాపు రూ.1500 కోట్లు వస్తాయని అంచనా వేశారు. గతంలోనూ ఈ ఆలోచన చేసినా అన్ని ఫ్లాట్లు అమ్ముడు పోలేదు. ఈ ఫ్లాట్లు విక్రయించే అంశంపై త్వరితగతిన ఓ నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. గతంలో ప్రైవేటు సంస్థలకు కేటాయించిన ప్రభుత్వ భూములను పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించకుంటే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయంపై ఇటీవలే హైకోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇలాంటి భూములు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ మేర ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వాదాయం పెంచేందుకు కీలక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త ఆదాయ మార్గాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. సమీక్షలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్డు భవనాల ముఖ్య కార్యదర్శి వికాసరాజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, హౌసింగ్ కార్యదర్శి బుద్ధప్రకాష్ పాల్గొన్నారు.

పట్నం వదిలి.. పల్లెబాట

సొంత గ్రామాలకు పయనమయ్యారు. వాహనాలతో హైవేలు, దాబాలు కిటకిటలాడాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద దసరా వాహనాల రద్దీ నెలకొంది. టోల్‌గేటు వద్ద వాహనాలు బారులు తీరి వెళ్లాయి. 16గేట్లకు గాను 10 గేట్లకు ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. సాధారణ రోజుల్లో 35 వేలకు పైగా రాకపోకలు సాగిస్తుండంగా దసరా నేపథ్యంలో గురువారం 10 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగించిన్నట్టు నిర్వహకులు తెలిపారు. ఫాస్టాగ్‌లతో టోల్‌గేటు వద్ద వాహనాలు సాఫిగా వెళ్ళిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కాకుండ టోల్‌గేటు నిర్వహకులు నియంత్రణ చర్యలు చేపట్టారు. టోల్‌గేటు నిర్వహకులు, ట్రాఫిక్ పోలీసులు జాతయరహదారిపై పెట్రోలింగ్ నిర్వహించి ట్రాఫిక్ జామ్‌కాకుండా చూశారు.

అస్తవ్యస్త విధానాలతో కాంగ్రెస్ పాలన

బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కారు

కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 10 : బీఆర్ఎస్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ సర్కారు కూడా అస్తవ్యస్త విధానాలతో పాలన కొనసాగిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎసలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనాలోచితంగా వ్యవహరిస్తుండడంతో లక్షలాది మంది ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని చెప్పారు. కానీ, ఆ పేరు చెప్పి, పేదల ఇళ్లు కూల్చడమేంటని నిలదీశారు. మూసీతో ముడిపడి ఉన్న నగర మురుగునీటి వ్యవస్థకు పరిష్కారం చూపకుండా పేదల ఇళ్లు కూల్చి, వేలాది మంది బాధితులను ఎలా ఆదుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ కూడా పేదల ఇళ్లు మార్కింగ్ చేసిందని, స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనకడగు వేసిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి రూరల్, అర్బన్, హైదరాబాద్ సెంట్రల్, మహంకాళి, గోల్కొండ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కిషన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టాలని, ఆ తర్వాతే సుందరీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలంటూ కొన్ని కూల్చివేతలు చేపట్టి భయభ్రాంతులకు గురిచేయగా, ఇప్పుడు హైడ్రా పేరిట కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోందని మండిపడ్డారు.

అది పరిహారం కాదు.. పరిహాసం: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 10 : వరదలు ముంచెత్తిన నష్టంతో విలవిలలాడిన రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కారు మరో సారి నిండా ముంచిందని, అది పరిహారం కాదు.. పరిహాసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. 3.35 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే.. 79,574 ఎకరాలకు కంటి తుడుపుగా పరిహారమిచ్చి మమ అనిపించడం దారుణమని పేర్కొన్నారు. రైతులను ఆదుకునే విషయంలో ఉదారంగా వ్యవహరించలేరా? మానవత్వం ప్రదర్శించలేరా? అని నిలదీశారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. 5.20లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందంటూ కేంద్ర బృందానికి నివేదిక ఇచ్చింది నిజం కాదా? అని నిలదీశారు. ఇప్పుడు ఇంత భారీ కోతలతో పంట నష్టం అంచనాలను ఎందుకు తలకిందులు చేశారో..సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కొండా సురేఖకు సమన్లు!

వ్యక్తిత్వ హననానికి ప్రయత్నించారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి తొమ్మిదేళ్ల పాటు మంత్రి హోదాలో రాష్ట్ర ప్రగతి కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టానని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై రాజకీయంగా బురద జల్లేందుకు ఫోన్ ట్యాపింగ్, సినీ రంగ ప్రముఖులను బెదిరించడం, డ్రగ్స్, రేవ్ పార్టీలంటూ తనకు ఎలాంటి సంబంధం లేని అవాస్తవ విషయాలను ఆపాదిస్తూ అసత్యాలను కొండా సురేఖ మీడియా ముందు మాట్లాడి తన గౌరవ మర్యాదలకు భంగం కలిగించారని కేటీఆర్ పేర్కొన్నారు. భారత న్యాయ సంహితలోని సెక్షన్ 356 ప్రకారం సురేఖపై క్రిమినల్ పరువు నష్టం కేసు నమోదు చేయాలని తన ప్రైవేట్ ఫిర్యాదులో కోరారు. ఈ కేసులో సాక్షులుగా తుల ఉమ, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, దాసోజు శ్రవణ్‌లను పేర్కొన్నారు. కొండా సురేఖ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు, టీవీ చానెళ్లలో ప్రసారమైన వార్తలు, పత్రికల్లో, వెబ్‌సైట్లలో ప్రచురితమైన వార్తా కథనాలను కలిపి మొత్తం 23 ఆధారాలను కోర్టుకు కేటీఆర్ న్యాయవాదులు సమర్పించారు.

'స్టేట్' మారాల్సిందే!

కేంద్రం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ విషయంలో స్పష్టమైన తేడా వచ్చింది. ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆయన తెలంగాణలో విధులు నిర్వహించడానికి వీల్లేదని, వెంటనే రిలీవ్ కావాలని టీ-హైకోర్టు గత ఏడాది స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇతర అధికారులకు సంబంధించిన వినతులను మరోసారి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశం ప్రకారం, అభ్యంతరాల పరిశీలన బాధ్యతను కేంద్రం విశ్రాంత ఐఏఎస్ అధికారి దీపక్‌కు అప్పగించింది. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం, అధికారుల అభ్యర్థనలు తోసిపుచ్చుతూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో... ఐఏఎసలు ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, మల్లెల ప్రశాంతి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ... ఐపీఎసలు అంజనీ కుమార్, అభిలాష బిస్ట్ ఏపీకి రానున్నారు. ఇక... ఏపీలో పనిచేస్తున్న ఐఏఎసలు సృజన, సీహెచ్ హరికిరణ్, శివశంకర్ లోతేటి తెలంగాణకు వెళ్లనున్నారు. వీరంతా ఇప్పుడు తాము పని చేస్తున్న రాష్ట్రాల్లో రిలీవ్ అయ్యి... 16వ తేదీలోగా తమ సొంత కేడర్ రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని డీవోపీటీ ఆదేశించింది. అదే సమయంలో తమను తెలంగాణకు కేటాయించాలన్న ఏపీ కేడర్ ఐఏఎసలు ఎస్ఎస్ రావత్, అనంతరాము విజ్ఞాపనను డీవోపీటీ తిరస్కరించింది.

వైఎస్ఆర్సిపి కార్యకర్త భార్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్

రామాపురం రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 10

రామాపురం మండలంలోని వైఎస్ఆర్ సీపీ కార్యకర్త అయినా కోటకొండ నారాయణ భార్య కోటకొండ నారాయణమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని దాన సంస్కారం కొరకు 5000 రూపాయలు డబ్బులు ఇచ్చి నివాళులు అర్పించిన చిట్లూరు వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ ఊరగాయల మురళీమోహన్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పడిగల శ్రీను కోటకొండ సుబ్బయ్య రామ్మోహన్ రసూల్ మద్ది కాయల క్రీష్ణయ్య. నాగేశ్వర వెంకటరమణ తదితరులు నివాళులర్పించడం జరిగింది

చర్చి వార్షికోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని 8వ వార్డులో మెస్సీయ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో జరిగిన చర్చి వార్షికోత్సవంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, సాతులూరి కిరణ్ కుమార్, కంభంపాటి అనిల్ కుమార్, కుర్రి శివారెడ్డి మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటు సారా తరలిస్తున్న ఇరువురు వ్యక్తులు అరెస్ట్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 10బీ

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని నాటు సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 50 లీటర్ల నాటు సారా. ఏపీ 40 ఏకే 46 41 నంబర్ గల స్ప్లెండర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు కొయ్యలగూడెం ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు వీరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు నాటు సారా విక్రయించిన తరలించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబురావు సింహాచలం తదితరులు ఉన్నారు.

8వ రోజు 'శ్రీ దుర్గా దేవి' గా దర్శనమిచ్చిన అమ్మవారు

జన సముద్రం న్యూస్, మాచర్ల, అక్టోబర్ 10. పట్టణంలో వేంచేసియున్న "శ్రీ అన్నపూర్ణ దేవి అమ్మవారి దేవస్థానం లో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు 8వ రోజు "శ్రీ దుర్గా దేవి అమ్మవారి" గా ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ ప్రత్యక పూజా కార్యక్రమం లో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి మరియు వారి సతీమణి పద్మావతి పాల్గొన్నారు.

హర్యానా ఎన్నికల ఫలితాలే నిదర్శనం..

ఏ రాష్ట్రం అయిన ప్రజలు బీజేపీకి పట్టం పడుతున్నారు

- ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు

10-09-2024: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ హర్యానా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయ ధంకా మోగించిన సందర్భంగా విజయోత్సవ వేడుకలను బీజేపీ ఆంధ్రప్రదేశ్-రాష్ట్ర కార్యాలయంలో మరియు ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రముఖ బీజేపీ నాయకులు , నందిగామ టౌన్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ డాక్టర్ తరుణ్ కాకాని ,బీజేపీ జాతీయ ఈసి సభ్యులు సోము వీర్రాజును కలిసి , ఏపీ వారధి రాష్ట్ర ఇంచార్జి దిలీప్ కిలారు , బీజేపీ బీసి మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ , బీజేపీ ఏపీ మెంబర్‌షిప్ కన్వీనర్ సీతారామాంజనేయచౌదరి (తపనా చౌదరి) , బీజేపీ ఏపీ రాష్ట్ర ప్రోటోకాల్ హెడ్ శ్రీ పీయూష్ దేశాయ్ , ఛైర్మన్ -20 పాయింట్ల కార్యక్రమం మరియు బీజేపీ ఏపీ చీఫ్ ప్రతినిధి దినకర్ లంకా, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ అడ్డూరి మరియు ఇతర బీజేపీ ఏపీ రాష్ట్ర , ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఘనం గా స్వీట్స్ పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా తప్పని రుజువు అయ్యాయని , హర్యానా లో వరుసగా మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యటం బిజెపి పనితీరు కి నిదర్శనం అని. దేశం లో మోడీ నాయకత్వం పై నమ్మకానికి ఇది నిదర్శనం అని అన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జూలకంటి దంపతులు

ఘన స్వాగతం పలికిన ఆలయ పాలకవర్గ సభ్యులు

అమ్మవారి కుంకుమ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దంపతులు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10, పల్నాడు జిల్లా, కారంపూడి.

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవీ నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధర్మపత్ని శోభారాణి ను కమిటీవారు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు .వధ ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దేవాలయ అర్చకులు సాయి మణికంఠ వేదమంత్రాలతో ఆశీర్వచనం కార్యక్రమం నిర్వహించి దేవస్థాన అధ్యక్షులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు మరియు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను , ఆర్యవైశ్య మహిళా కమిటీ అధ్యక్షురాలు ఇమ్మడిశెట్టి కోమలి మరియు మహిళా సభ్యులు ఎమ్మెల్యే ధర్మపత్ని శోభారాణి ను సత్కరించారు. మహిళా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన బతుకమ్మ వద్ద పూజా కార్యక్రమాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భరత నాట్య కార్యక్రమాన్ని తిలకించి పిల్లలను అభినందించారు. అనంతరం శ్రీ వీర్ల అంకాలమ్మ తల్లి దేవస్థానములో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వాసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ వాసవి ఆర్యవైశ్య దేవస్థాన కమిటీ, ఆర్యవైశ్య మహిళా కమిటీ, శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి సేవాదళ్ మహిళా కమిటీ, కారంపూడి మండల మరియు పట్టణ ప్రజలు, భక్తులు, మహిళా భక్తులు, కారంపూడి మండల మరియు పట్టణ ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్.ఆర్.ఐ క్రిష్ణప్రసాద్ సేవలు అభినందనీయం జక్కా శ్రీనివాసరావు

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం

జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 10.అన్ని దానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పదని, అన్నార్తుల ఆకలి బాధ తీర్చటం కొరకు అన్నదానం చేయటం అభినందనీయమని, శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ నివాసి, ఆమెరికాలో నివాసం ఉంటున్న ఉన్నం వెంకటక్రిష్ణ ప్రసాద్ మనమడు వియాన్‌శేఖర్ 5వ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, పేదలకు అన్నదానం చేయటం అభినందనీయమన్నారు. ఇక్కడ నుండి బ్రతుకుతెరువు కోసం దూర ప్రాంతాలకు వెళ్ళినప్పటికి సోంత ఊరు మర్చిపోకుండా పలు సేవా కార్యక్రమాలను స్నేహితుల ద్వారా ఇక్కడ జరిపించటం హర్షణీయమన్నారు. ఇక్కడే చదువుకొని స్థానిక ఎస్.బి.ఐ లో ఉద్యోగం చేసిన క్రిష్ణప్రసాద్ చాల కాలం క్రితమే ఆమెరికాలో స్థిరపడిపోవటం జరిగినా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేదలు ఉండే ప్రభుత్వ వైద్యశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఉన్నం వెంకటక్రిష్ణ ప్రసాదు, వియాన్ శేఖర్‌లను అభినందించారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఉప్పుతోళ్ళ రమేష్, తుమ్మేపల్లి సాంబశివరావు, పివిఆర్ యాదవ్, ఓరుగంటి చెన్నకేశవరావు, ఆదివిష్ణుయాదవ్, మార్క్ ఉప్పు ప్రసాదు, వాసు, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డు నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్10, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని 13వ వార్డులో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు మరియు పలువురు ఎన్డీయే కూటమి ప్రముఖులు, కార్యకర్తలు, ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి సుభాషిని.

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 10 పుల్లలచెరువు.

మండలంలోని పెద్ద పిఆర్సి తండాలో పంట నమోదు కార్యక్రమాన్ని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి సుభాషిని గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు కార్యక్రమాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు దీనివలన ప్రకృతి వైపరీత్యాలలో ప్రభుత్వం నుంచి సహాయం అందించడానికి ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి సుభాషిని, మండల వ్యవసాయ అధికారి పి నిర్మల దేవి, వి ఏ ఏ అనిత, కృష్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, అక్టోబర్ 10, మాచర్ల.

మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని ఎనిమిదవ వార్డులో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవాల భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు, మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి ఎనుముల కేశవరెడ్డి, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, కజ్జం సైదయ్య మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కుక్కమూడి దాసు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. అర్ధవీడు తశీల్దార్ గా పని చేస్తూ గుండెపోటుతో బుధవారం మరణించిన కుక్కమూడి దాసు మృతి పట్ల సంతాప వ్యక్తం చేస్తూ ది10-10-2024 అనగా ఈ రోజు ఆయన స్వగ్రామం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం రచ్చమాలపాడు గ్రామంలోని ఆయన భౌతిక కాయానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులను పలకరించి వివరాలు తెలుసుకొని ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలోదళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ పాల్గొన్నారు.

గిద్దలూరు ఎమ్మెల్యే ని కలిసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని గురువారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

శ్రీ మహిషాశుర మర్ధిని అలంకారంలో సర్వమంగళ దేవి అమ్మవారు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10

మండల కేంద్రంలోని విశ్వ భారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ మహిషాసుర మర్ధిని గా అమ్మవారిని ప్రత్యేకంగా అమ్మవారిని ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు మంగళ హారతుల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారి చీరలు , స్వామి వారి పంచలను వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి, ఓబులేశ్వరమ్మ ,ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి , భూదేవమ్మ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

శ్రీ మహకాళికాదేవి గా దర్శనం ఇచ్చిన వాసవీమాత

జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల అక్టోబర్ 10.మాచర్ల పట్టణంలోని శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని గురువారం నాడు, శ్రీ మహకాళికాదేవిగా అలంకరణ గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వాసవీ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పలువురు దంపతులు కుంకుమ పూజలో పాల్గొన్నారు. శ్రీ షిర్డిసాయిబాబా వారి ఆలయంలో అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరణ గావించారు. శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో అమ్మవారిని శ్రీ మహదుర్గాదేవిగా అలంకరణ గావించారు. శ్రీ కోదండ రామాలయంలో మహిళలు బతకమ్మలను ఏర్పాటు చేసి ఆట, పాటలతో ఆలరించారు. పలు వీధులలో మహిళలు రహదారి పైన బతకమ్మలను ఏర్పాటు చేసి ఆట, పాటలతో ఉత్సవాలను నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ, తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అమ్మవారి దేవాలయంలో పూజ కార్యక్రమాలను, అమ్మవారి అలంకరణను అర్చకులు బత్తెనపాటి శ్రీనివాసశర్మ, వాసవీదత్తు, కొండవీటి రాఘవాచార్యులు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ వాసవీ అమ్మవారి దేవస్థాన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు భవనాశి వెంకటేశ్వర్లు, పన్నిధి హనుమంతురావు, సభ్యులు మాశెట్టి సైదరావు, కూనిశెట్టి చినవెంకటేశ్వర్లు, గుండా వెంకటమల్లికార్జునరావు, తుమ్మేపల్లి అంకేశ్వరరావు, చిన్ని చంద్రశేఖరరావు, కొత్త శ్రీదేవి, పరిటాల ధనలక్ష్మి, మేడా వెంకటలక్ష్మి, చిన్ని ఆదిలక్ష్మి, కొత్తమాను వీరాంజనేయులు, పిఎవి భాస్కరరావు, రాచమడుగు వెంకటేశ్వర్లు, చిన్ని సత్యనారాయణ, విడేల సుందరరావు, చల్లంచర్ల సత్యనారాయణ, భవనాశి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ఉత్సవాలను పర్యవేక్షించారు.

పారిశుద్ధ కార్మికులకు, నిత్యావసర సరుకులను అందచేసిన పామిడి ఇంచార్జ్

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 10 (పామిడి)

పామిడి పట్టణ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పారిశుద్ధ కార్మికులకు దసరా కానుకగా ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం లో ఎంఎల్ఏ తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పామిడి పంచాయతీ పరిధిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 100 రోజులు గడిచిన సందర్భంగా గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికులకు దసరా కానుకగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు అదే విదంగా ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా గారు స్వర్గస్తులైన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు,ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు అధికార సిబ్బంది తదితరులు కలిశారు.

జిల్లా పరిషత్ పాఠశాల సమస్యలకు పరిష్కారం ఉండదేమో

చిట్వేలి జనసముద్రం అక్టోబర్ 10నమస్తే చిట్వేలి శ్రీ తేజ న్యూస్అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లాలో అత్యంత ముఖ్యమైన పాఠశాలగా పేరు గడించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో సమస్యలు ఉంటే ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు నాయకులు ప్రయత్నం చేస్తున్నారో లేదో అర్థం కాని పరిస్థితి కారణం 1400 మంది పైగా విద్యార్థులు చదువుతున్న ఆ పాఠశాలలో వంటశాల గురించి మండల సర్వసభ్య సమావేశాలలో చర్చకు వచ్చిన పత్రికలు నిరంతరం ఘోషించిన నవ్విపోదురు గాక నాకేంటి అన్న రీతిలో అధికారులు నాయకులు వ్యవహరిస్తున్నారే తప్ప సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం లేదని అర్థమవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు వంటశాల పరిస్థితి ఎలా ఉన్నా ఇటీవల పాఠశాల మెయిన్ గేటు ఓ వాహనం ప్రమాదం వల్ల దెబ్బ తినడం జరిగింది ఆ రోజు నుంచి అక్కడ గేటు లేకపోవడంతో విద్యార్థులకు అది మంచి అవకాశం గా మారుతున్నది ఎప్పుడైనా పాఠశాలకు రావచ్చు అన్న రీతిలో ఉంటుంది మూగజీవాలు కూడా స్వేచ్ఛగా అక్కడికి వెళ్లే అవకాశం ఉంటుంది వంటశాల పరిస్థితి ఎలా ఉన్నా కనీసం పాఠశాల గేటునైనా సరే ఏర్పాటు చేసి పాఠశాలకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇంకా అనేక రకాల సమస్యలు ఉన్నప్పటికీ కూడా విద్యార్థులకు ఇబ్బంది కలిగించే ఇలాంటి సమస్యలనైనా సరే తక్షణమే పరిష్కరించాలి ఉన్న గేటు ఏమైనట్టు ఎందువల్ల ఆ గేటు ప్రస్తుతం లేదు ఒకవేళ ప్రమాదం జరిగితే ప్రమాదం చేసిన వారి పైన చర్యలు ఏమైనా తీసుకున్నారా లాంటి ప్రశ్నలు ప్రజలు చర్చించుకుంటున్నారు

మహిషాసుర మర్ధిని అలంకారములో అమ్మవారు

చిట్వేలి జనసముద్రం అక్టోబర్ 10 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకారంలో చిట్వేలిలో అమ్మవారి శాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు అత్యంత వైభవంగా కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించడం నిర్వాహకులకు ఆనవాయితీ నేడు చిన్నారులచే భరతనాట్యం భక్తులను ఎంతగానో ఆకర్షించింది ముఖ్యంగా ఇక్కడ అంతరించిపోతున్న ప్రాచీన కళా నృత్య సంపదను వెలికి తీసే దానికి వారు ప్రాముఖ్యత ఇవ్వడం ప్రజలు హర్షిస్తున్నారు అమ్మవారు మహిషాసుర మర్ధిని అవతారంలో దర్శనమిస్తూ సమాజంలోని చెడు ను తొలగించి మంచిని చేకూరుస్తుంది ప్రతినిత్యం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తూ అద్భుత దీప అలంకరణతో దేవాలయాన్ని శోభాయ మానంగా తీర్చిదిద్దుతూ అమ్మవారిని ప్రతినిత్యం ఒక అవతారంలో అలంకరిస్తూ నిర్వాహకులు కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు చిట్వేలి లో అమ్మవారి శాల దసరా వచ్చిందంటే భక్తులతో కిటకిటలాడుతుంది మండలంలోని భారీ సంఖ్యలో భక్తాజులు అమ్మవారిని దర్శించుకుని పునీతులు అవుతున్నారు

సిరిమాను ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10, పల్నాడు జిల్లా,మాచర్ల.

మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ జాతరలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. గురువారం నిర్వహించిన సిరిమాను ఉత్సవంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేలకు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యేలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖశాంతులతో ఉండాలని, ఆకాంక్షిస్తూ అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే జూలకంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, కొమెర దుర్గారావు, పంగులూరు పుల్లయ్య ,నేరెళ్ల వీరస్వామి, కూరాకుల కోటేశ్వరరావు, గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి ,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: జూలకంటి బ్రహ్మానందరెడ్డి

- 60 కుటుంబాలు వైసీపీ ని వీడి టీడీపీ లో చేరిక

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలంగ్రామాల అభివృద్ధికి, ప్రశాంత వాతావరణానికి ప్రజలు సహకరించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కోరారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మండల పరిధిలోని కొత్త పుల్లారెడ్డి గూడెంకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు చెందిన 60 కుటుంబాల వారు, వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. క్షణికావేశంలో వివాదాలకు పోయి జీవితాలు పాడు చేసుకోవద్దని పరస్పరం సహకరించుకుంటూ, గ్రామాలను అభివృద్ధి పథంలోకి నడిపించుకోవాలని సూచించారు.

శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా దేవి శరన్నవరాత్రులు మహోత్సవములు

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగర్ లో గల ఆనంద ఆశ్రమంలో దేవి శరన్నవరాత్రుల కార్యక్రమం శ్రీ ఆనందాశ్రమంలో వేంచేసి ఉన్న శ్రీ రాజేశ్వరి మహాదేవి శ్రీ కనక దుర్గమ్మగా దర్శనమిచ్చారు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారికి శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక అలంకరణ లు చేశారు ఉదయం 7 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు శ్రీ దుర్గా అష్టోత్తర శతనామావళి శ్రీ దుర్గా అష్టకము లు సామూహిక శ్రీచక్ర కుంకుమార్చనలు భజనలు చేసి ధూప దీప నైవేద్యం సమర్పించి సామూహిక పంచ హారతులు ఇచ్చారు పురోహితులుమణి బాబు శర్మ వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భైరవానంద స్వామి మాట్లాడుతూ మరుసటి రోజు అమ్మవారు శ్రీ ఈశ్వరాంబ మహి సాసుర మద్దినిగా దర్శనమిస్తుందని భైరవ నంద స్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది

దుర్గ మాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 10 , భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:–శ్రీశ్రీశ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీబీనగర్ దుర్గా మాత ఉత్సవ కమిటీ" ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి. పోచంపల్లి చౌరస్తాలో. ఆలయం ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా మాతా మండపం వద్ద 8వ రోజు "శ్రీ దుర్గా దేవి రూపాలంకరణలో కొలువైవున్న అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ శ్రీ బొక్క జైపాల్ రెడ్డి.దర్శనానంతరం ఉత్సవ కమిటీ వారిని శాలువాతో సన్మానించి,జ్ఞాపికతో సత్కరించడం జరిగింది,ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,%దీ=ా% పార్టీ నాయకులు దుర్గా మాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా నివాళులర్పించిన పెరుమాళ్ళ జీవనందరెడ్డి

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 10 (పామిడి)

భారత దేశ దిగ్గజం రతన్ టాటా,మన జీవన శైలి లో ఉపయోగ పడే ప్రతీ వస్తువును తయారు చేసి, కాఫీ దగ్గరనుంచి కార్లు వరకూ, సాల్ట్ నుండి సాఫ్టువేర్ వరకూ ఉప్పు నుండీ ఉక్కు వరకూ విస్తరింప చేసిన ఎన్నో వేల వేల కంపెనీలు దేశ, విదేశాలలో, పెట్టీ లక్షల మందికి ఉపాధి కల్పించిన మహామనిషి,ఇంకా ఎంతో మానవతా వాది,నిరాడంబరుడు, వచ్చే ఆదాయం లో ప్రజా సేవకే 60% కర్చుపెడుతున్న గొప్ప వ్యక్తి , యావత్ ప్రపంచం గర్వపడే వ్యక్తి రతన్ టాటా గారు అనే పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం గజరాంపల్లి గ్రామం నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీ నందు రతన్ టాటా మృతి పట్ల సంతాపం తెలిపారు. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ,విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా, దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ నివాళ్ళు అర్పించారు..

బాబా సన్నిధి లో మంచికంటి ధనంజయ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు.

అక్టోబర్ 10 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రంలోని శ షిరిడి సాయిబాబా దేవస్థానం చైర్మన్ మంచికంటి ధనంజయ జన్మదిన వేడుకలను గురువారం సాయిబాబా సన్నిధిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మంచికంటి ధనుంజయ గుడిలో వేద పండితుల సమక్షంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ,ప్రముఖులు మంచికంటీ ధనుంజయకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుంభ పుల్లారెడ్డి, కొమిరిశెట్టి వెంకటయ్య, శ్రీను, దేవులపల్లి సుదర్శన్, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు.

దామరచర్ల మండలం.అక్టోబర్ 10.(జనసముద్రం న్యూస్):

అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన షేక్ మీరావలి కుమార్తె వివాహం దామరచర్ల మండల కేంద్రంలో గల లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగింది.ఇట్టి వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి,మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి,మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్,మాజీ జడ్పిటిసి ఆంగోతు లలిత హాథిరాం నాయక్,మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి,మాజీ ఎంపీటీసీ సోము సైదిరెడ్డి,పిల్లి సింగన్న,చెన్ను రామిరెడ్డి,స్వామి నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ కి టీ షర్టు పంపిణీ చేసిన నవాబ్ పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

చిగురుమామిడి: చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి వాకర్స్ కి టీ షర్ట్స్ పంపిణీ చేశారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి వ్యాయామం చేయాలని కోరారు. ప్రస్తుతానికైతే పదిమందికి టీ షర్టు పంపిణీ చేశానని ఇంకా ముందు ముందు వ్యాయామం చేయడానికి ఎంతమంది వచ్చినా వారికి టీ షర్టు పంపిణీ చేస్తానని తెలిపారు.

ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు విచారణ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజరాబాద్ పట్టణంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని కొత్త వ్యక్తులు మరియు లాడ్జిల నందుగల వారిని హుజురాబాద్ చుట్టుపక్కల కొత్తగా నివసిస్తున్న వారిని హుజూరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో విచారించనైనది.సద్దుల బతుకమ్మ గురించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది..కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్త గా ఉండాలని, ఎవరికి ఇబ్బంది కలిగిన మాకు సమాచారం ఇవ్వాలని కోరారు..

హన్మకొండ లో డీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సంబురాలు

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ సెప్టెంబర్10:

హన్మకొండ జిల్లా డీజేఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో డీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నయీంనగర్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణా రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై కేక్ కటింగ్ చేసినారు అనంతరం మాట్లాడుతూ యూనియన్లకు అతీతంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద పత్రికలు చిన్న పత్రికలు అంటూ బేధాలు లేకుండా చూడాలి అక్రిడేషతో సంబంధం లేకుండా ఇండ్లు లేదా ఇంటి జాగలు ఇవ్వాలని అక్రిడేషన్ ప్రామాణికం కాదు, జర్నలిస్టులకు సంస్థ ఇచ్చిన యాజమాన్యం ఐడి కార్డ్ ప్రామాణికం జర్నలిస్టును గుర్తించడానికి వర్కింగ్ జర్నలిస్టులందరికీ డిజేఎఫ్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ ముందు ఉంటుంది పాత్రికేయులందరికీ డీజేఎఫ్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిజేసారు డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలక్రితం తెలంగాణ పోరగడ్డ ఉద్యమాల గడ్డ కరీంనగర్ కళా భవన్ లో అక్షర యోధులు మనసాని కృష్ణారెడ్డి మేధస్సు నుండి వెలుబడి తెలంగాణ జిల్లాలకు రూపంతరం చెందింది ఈ సంఘం ముఖ్య ఉద్దేశ్యం చిన్న, పెద్ద తారతమ్యాలు, అక్రిడెషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి,కార్పొరేట్ లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకి 50% ఫీజు రాయితీ ఇవ్వాలని. వర్కింగ్ జర్నలిస్టు పై ఆధారాలు లేకుండా అక్రమ కేసులు పెట్టరాద్దు అని అలుపెరుగనిపోరాటం చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమం లో హన్మకొండ జిల్లా డీజేఎఫ్ అధ్యక్షులు కాసుల శ్రీనివాస్, వరంగల్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్,డీజేఎఫ్ ఉపాధ్యక్షులు సాగంటి మంజుల, ఎర్రోళ్ల సతీష్, పెద్దోజు

శ్రీనివాస్,కోశాధికారి కందుకూరి కిరణ్ కుమార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలోజు రాంమూర్తి జేపీఎఫ్ రాష్ట్ర కో –కన్వీనర్ కె నరేష్ రాష్ట్ర కార్యదర్శి చీకటి సతీష్,డీజేఎఫ్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోశాల బిక్షపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అంజద్,జేపీఎఫ్ కార్యదర్శి సురాసి రాజు,రాష్ట్ర కార్యదర్శి మనసాని నరేందర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ అధికార ప్రతినిధి గైని రవీందర్,దొమ్మటి ప్రవీణ్,బి శ్రీనివాస్ శారువాక అధిక సంఖ్యలో జర్నలిస్టు లు పాల్గొన్నారు

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సమావేశం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజూరాబాద్ :తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టా ప్ర) కరీంనగర్ జిల్లా శాఖ కార్యనిర్వాహక వర్గ సమావేశం గురువారం రోజు జిల్లా అధ్యక్షులు శ్రీ చందుపట్ల జనార్ధన్ అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలోని స్థానిక సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించనైనది.ఇట్టి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పాలకుర్తి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి జూలై 2023 నుండి అమలు చేయాలని పెండింగ్ లోనున్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరినారు. అదేవిధంగా డిప్యూటీ జనరల్ సెక్రటరీలు శ్రీ తూపురాం సీతారాం మరియు శ్రీ గడ్డం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచి ఉద్యోగులలో ఆత్మస్థైర్యాన్ని కలిగించాలని డిమాండ్ చేస్తూ ప్రతి జిల్లాలో ఈ హెచ్ ఎస్ క్రింద రెండు వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి నగదు రహిత వైద్యాన్ని అందించి మరియు కమ్యూ టేషన్ రికవరీని 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ కట్ట నాగభూషణాచారి, కోశాధికారి శ్రీ తిరుమలయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య ,సయ్యద్ మునురుద్దీన్ ,ప్రభాకర్ రెడ్డి, గరిగ చంద్రయ్య ,ఈ రామస్వామి, బైరి ప్రకాష్ ,హుజురాబాద్ శాఖ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య ,కోశాధికారి మండల వీరస్వామి, సీనియర్ నాయకులు గెజిటెడ్ హెడ్మాస్టర్ పీ సత్యనారాయణ మారేపల్లి మొగిలి, మేక మల్ల సుధాకర్, సారభద్ర స్వామి, తౌటమ్ శ్రీహరి,

ఆర్ రామకృష్ణయ్య, తాటిపాముల కనుకయ్య, తాళ్ల పెల్లి రామ కిష్టం, దొంత హరికిషన్ ,గాజే గంగయ్య ,ఎం సత్యనారాయణ ,డి మల్లయ్య , పోశాలు ,సత్యనారాయణ, జే రామచంద్రం ,ఆర్టీసీ నాయకులు పండరి సింగరేణి, నాయకులు ముక్కెర మొగిలి, బి రాజయ్య, మునిగంటి రవీందర్ ,పోగు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

మార్కెట్ కమిటీ చైర్మన్ ని సన్మానించిన మూడవత్ రాజేందర్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.10,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధిబీ

జనసముద్రం న్యూస్ వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన భూక్యా భీమా నాయక్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ బానోతు రాములు నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ భువనగిరి మండల అధ్యక్షులు భూక్యా రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ బీబీనగర్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ బి.రాకేష్ నాయక్ బి గోపీ నాయక్. బి వెంకటేష్ లింగం నాయక్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బతుకమ్మ సంబరాలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్10 చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో ఎస్సి కాలనిలో గురువారం ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది.తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక,తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతి పాత్రమైన,బతుకమ్మ పండుగను చివరి రోజు మహిళాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు తీరు తీరు పువ్వులతో బతుకమ్మలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం బతుకమ్మలను గ్రామ చెరువులో నిమర్జనం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవమ్మ ,సత్యమ్మ, లింగమ్మ, శివానిలా ,సంతోష, రాజేశ్వరి, సిరి,జ్యోతి,అనూష,చిట్టి గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పురాతన గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేత

అక్టోబర్ 10, మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామంలోని పెద్ద చెరువు వద్ద గల చాంద పోచమ్మ దేవాలయానికి100 సంవత్సరాల చరిత్ర కలదు.బారెవాడ పెద్ద మనుషులు ప్రజల కోరిక మేరకు 21000,వేల రూపాయల విలువ గల సిమెంట్, ఇటుక, ఇసుక కు ఆర్థిక సాయం అందజేసిన భక్త మార్కండేయఆలయ కమిటి అధ్యక్షుడు ఎల్క రామ్ చందర్ వీరి వెంట రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు దత్తా త్రేయ రావు,తాండూర్ నవీన్, లోంబటి మల్లేష్, మోర్ల బాపు, ఇడిదినేని లచ్చన్న, కోల్లురి మల్లేష్, పెరిక బెల్లాజీ పాల్గొన్నారు.

సప్త జీవనదులలో స్నానం చేసినవారి జన్మధన్యం.

జనసముద్రంఅక్టోబర్ 10 బ్యూరో చీఫ్ టీజీ ఎపి గంగేచ యమునే చైవా కృష్ణే గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరిజ లేస్మిన్ సన్నిధింకురు. హిందూ సనాతన సాంప్రదాయవాదులు జీవనదిలో స్నానం చేసినప్పుడు పై శ్లోకాన్ని జపిస్తారు. పై శ్లోకంలో వివరించిన గంగ, యమున, కృష్ణ, గోదావరి, సరస్వతి, నర్మద, సింధు, కావేరి ఈ పుణ్య నదులలో స్నానము చేసి నట్లయితే జన్మ ధన్యమవుతుందని వీరి కుటుంబం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లుతుందని సనాతన సాంప్రదాయవాదులు విశ్వసిస్తారు. మద్రాస్ నగరానికి చెందిన వాసుదేవన్అనే భక్తుడు మద్రాస్ నుండి బయలుదేరి ఒక సింధు నది తప్ప ఇతర నదులలో స్నానం చేస్తూ అక్టోబర్ 10వ తేదీ గురువారం భద్రాచలం దివ్య క్షేత్రం లో పుణ్య గోదావరి నదిలో స్నానమాచరించారు. సింధునది దేశ సరిహద్దులకు సమీపంలో ఉన్నందున ఆ నదిలో పుణ్య స్నానం చేయలేకపోయానని ఇప్పటికీ 6 నదులలో స్నానాలు చేయడం జరిగిందని ఇక్కడి నుండి శ్రీరంగ క్షేత్రంలో కావేరి నదీ స్నానంతో నా నది స్నాన యాత్ర పూర్తవుతుందని వాసుదేవన్ తెలిపారు. భద్రాచలం వచ్చిన ఆ భక్తునికి స్థానిక బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ క్షేత్ర సంకల్పంతో గోదావరి నది స్నానం చేయించారు. అనంతరం వాసుదేవన్ శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ లో బహుమతులను అందచేసిన ఎస్ఐ తోట తిరుపతి

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:10 అక్టోబర్

వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గొట్టే పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం చివరి రోజున ముఖ్య అతిథిగా వీణవంక ఎస్సై తోట తిరుపతి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గా 5,000 ఫ్రెండ్స్ ఎక్స్ ఐ రెండవ బహుమతిగా ఎస్ వి వారియర్స్ 2,500 గా బహూకరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గొట్టే పుల్లయ్య మాట్లాడుతూ భేతిగల్ గ్రామంలో నీ యువత క్రీడాల మీద శ్రద్ధ చూపినట్లయితే భవిష్యత్తులో గవర్నమెంట్ జాబ్ పొందడానికి ఈ యొక్క క్రీడాలో ఎంతగానో మీకు ఉపయోగపడుతుంది అని అన్నారు ఎస్సై తిరుపతి మాట్లాడుతూ యువత ప్రతి క్రీడాలో ముందడుగు వేసి వారి యొక్క ప్రతిభాను కనపర్చినట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుంది అని వారు అన్నారు ఈ క్రీడాలతో మంచి వ్యాయామం కూడా మెరుగుపడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బేతిగల్ యువత పాలుగోన్నారు

గ్రామ గ్రామాన ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10 కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో గాంధారి మండలంలో రామలక్ష్మణ పల్లి గ్రామ ప్రజలు సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా మణులు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం ఆడబిడ్డలకు పూల సంబరం ప్రకృతి పండుగ అశ్వయుజమాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులు జరుపుకుంటారు తెలంగాణ ఉద్యమంలో దీని ప్రాధాన్యత పెరిగి రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నాం పువ్వులనే పూజించే విధానం ఈ పండుగ విశిష్టత గత వెయ్యి సంవత్సరాల నుండి బతుకమ్మను గౌరమ్మగా పూజిస్తాము తెలంగాణ ప్రజలు వర్షాకాలం చివరిలో శీతాకాలం ప్రారంభంలో వస్తుంది దసరాకు ఒకటి రెండు రోజుల తేడాలో వస్తుంది ఇప్పుడు సద్దుల బతుకమ్మ జరుపుకుంటున్నాం తెలంగాణ ఉద్యమంలో ఒక ఉత్తేజం కలిగించే రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించింది నేడు విదేశాలలో సైతం బతుకమ్మ ఆడుతున్నారు విమలం సంధ్య అక్క వామాపక్ష బావజలం ఉన్నవారు బడుగుల బతుకమ్మ ప్రచుర్యంలోకి తెచ్చారు క్రీస్తుశకం 1997 వేములవాడ చాళుక్యుల పరిపాలించే వారు వారి వేములవాడ రాజేశ్వరుణ బాగా ఆదరించేవారు ఆపదలో ఉన్నప్పుడు వారు వేములవాడ రాజేశ్వరి మాతాను ప్రార్థించే వారు స్వయంగా క్రీస్తు శకం 1006 బారి శివలింగాన్ని ప్రతిష్టించారు నిజాంనవాబుల దురగతాలను జానపదాల రూపంలో స్త్రీలు పాడుకునే వారు తమ శ్రమను హక్కులను లిప్ లేని పాటలు జానపదాలు రూపంలో పాడుకునేవారు తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ

చీరలు పంపిణీ తెలంగాణ జాగృతి ద్వారా కవిత ఆధ్వర్యంలో విశ్వవ్యాప్తి అయింది ఈ పండుగ నేడు పోటాపోటీగా జరుపుకున్నారు రోజు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటే నేడు బతుకమ్మ ఆడే తీరు మారింది డీజే పాటలకు అనుగుణంగా విభిన్న స్టెప్పులతో ఆడుతున్నారు అష్టమి రోజు గ్రామ కూడలిలో పేర్చి ఊర్లో డప్పు చప్పట్లతో బతుకమ్మలు ఒక్క దగ్గర పెట్టి ఆడి గ్రామ చెరువులో నిమజ్జనం చేసి ముత్తైదువులు ఒకరి వాయినాలు ఇచ్చుకుంటారు పెళ్లయిన ఆడపిల్లలను ఇంటికి అతిదులుగా పిలుచుకొని చీర సారె పెడతారు ఈ కార్యక్రమంలో మహిళా మణులు గ్రామస్తులు తరుతరులు పాల్గొన్నారు

వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మహిళల ఉత్సాహాన్ని చల్లబరిచిన వర్షం

జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 10: (కోహెడ ప్రసాదరావు)

మహిళలు అత్యంత ఆనందోత్సవాలతో జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం వైభవంగాను ప్రశాంతంగాను జరిగాయి. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయము నుండి ఎండ దంచిన సరిగ్గా మహిళలు బతుకమ్మ ఆడుకునే సాయంకాలము వేళలో గాలి దుమారముతో వర్షం కురియడంతో మహిళలు నిరుత్సాహానికి గురయ్యారు. దేవాలయాల్లో కొద్దిసేపు బతకమ్మ ఆటలు ఆడుకున్నారు. అనంతరం వర్షం వెలియడంతో మహిళలు ఉత్సాహంగా ముఖ్య కూడళ్లలో, చెరువు కట్ట వద్ద బతుకమ్మలనుంచి లయబద్ధంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని పాడుతూ వృత్తాకారముగా తిరుగుతూ బతుకమ్మ ఆటలను ఆడారు. అంతకుముందు ఉదయము నుండే రంగురంగుల పూలను సేకరించి తంగేడు,

గూనుగు, బంతిపూలతో బతుకమ్మలను తీర్చి గుమ్మడి పువ్వు లోని మొగ్గను గౌరమ్మగా భావిస్తూ బతుకమ్మలపై ఉంచి అలాగే పసుపు ముద్ద గౌరమ్మలను చేసుకుని పూజాది కార్యక్రమాలతో కొలిచారు. కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయములో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే గ్రామంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా, మల్లన్న చౌరస్తా అలాగే పలు వీధులలో బతుకమ్మలను ఉంచి మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం చెరువుల్లో బతకమ్మను నిమజ్జనం చేశారు. పసుపు ముద్దలను ముత్తైదువలు ఒకరినొకరు అందించుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను బతుకమ్మకు నివేదన చేసి ఒకరినొకరు ఇచ్చుకుంటూ ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అని ఒకరినొకరు అందించుకున్నారు. గ్రామాల్లోని చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనం చేసేందుకు గాను గ్రామపంచాయతీలు ఏర్పాట్లు చేశారు.

ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన గిరిజన ఆర్థిక అభివృద్ధి చైర్మన్.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు జర్నలిస్టులు.

జనసముద్రంన్యూస్: దండేపల్లి:అక్టోబర్ 9: ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటేవారు జర్నలిస్టులని తెలంగాణ గిరిజన అర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్నిబుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని,సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీయడం లో ముందుంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్సెటిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్,తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడివో జాగర్లమూడి ప్రసాద్, ఎస్సై ఉదయ్ కిరణ్, మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య,లయన్స్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదంషేట్టి మల్లికార్జున్, కొండు జనార్ధన్, పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షుడు రావనవేణి రవి,పిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్షుడు పానుగంటి లచ్చయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగర్శ్ రాజేశ్వర్ రావు,మార్కెట్ కమిటి డైరెక్టర్

కట్కూరి రాజన్న, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు చెన్నవేని బానుప్రసాద్,వివిధ కుల,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం వారోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు దరఖాస్తు చేసిన స.హ. చట్టం కార్యకర్త

బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి జిల్లా తెలంగాణ

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 10 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సమాచారాకు చట్టం వారోత్సవాలను అక్టోబర్ 12 నుండి 19 వరకు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లాలో అధికారికంగా స.హ. చట్టం వారోత్సవాలను జరపాలని జిల్లా ప్రజలకు అన్ని శాఖల అధికారులకు స.హ. చట్టంపై అవగాహన కల్పించాలనిపెద్దపల్లి జిల్లాకు చెందిన స.హ. చట్టం కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ సేవ్ ఆర్టిఐ – సేవ్ ఆర్టిఐ యాక్టివిస్ట్ అంటూ తేదీ : 10 అక్టోబర్ 2024 గురువారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు దరఖాస్తు ఇచ్చారు. దరఖాస్తులోని వారి డిమాండ్లు 1. పెద్దపల్లి జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ. చట్టం 2005 సెక్షన్ 2(హెచ్) ప్రకారం అధికార యంత్రాంగం సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అందులో పౌర సమాచార అధికారుల పేర్లు మార్పులు చేరుకులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి 2. పెద్దపల్లి జిల్లాలో స.హ. చట్టం సెక్షన్ 4(1)బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 17 అంశాల స్వచ్ఛంద సమాచారం వెల్లడించేలా చేయాలి.3. పెద్దపల్లి జిల్లాలో స.హ. చట్టం 2005 ఆర్టిఐ జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలు ఇద్దరు ఆర్టిఐ కార్యకర్తలను సభ్యులుగా నియమించాలి. 4. పెద్దపల్లి జిల్లాలోని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు గల అన్ని

ప్రభుత్వ శాఖల అధికారులకు స.హ చట్టం 2005 పై 3 నెలలకు ఒకసారి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. ఈ అంశాలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సానుకూలంగా స్పందించారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

బతుకమ్మ సంబరాలు డేగ కన్నుతో పర్యవేక్షణ

అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు...ఏసిపి గజ్జి కృష్ణ

జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 10 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) సద్దుల బతుకమ్మతో పాటు దసరా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ కోరారు. పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏసిపి గజ్జి కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రజలు సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశంలో పోలీసులు మఫ్టీలో ఉంటారని స్త్రీల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. దసరా వేడుకల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పెషల్ డ్రైవ్ చేశామని అన్నారు కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

అన్ని రకాల వరి ధాన్యాలకు బోనస్ ఇవ్వాలి...

సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.

దామరచర్ల మండలం.అక్టోబర్ 10.(జనసముద్రం న్యూస్):

సన్న రకాలకు మరియు దొడ్డు రకాలకు కూడా బోనస్ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు,సిపిఎం మండల కమిటీ సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు అన్ని రకాల ధ్యాన్యానికి 500 రూపాయల బోనస్ ను ఇచ్చి నల్లగొండ జిల్లాలో అధిక ఐకెపి కేంద్రాలను పెంచి రైతులకు అందుబాటులో అధికార యంత్రాంగం ఉండి కొనుగోలు చేయాలని అన్నారు,వెంటనే రైతు భరోసా డబ్బులు రైతు అకౌంట్లో జమ చేయాలని రెండు లక్షల పైన రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంపై రైతాంగం అంతా అయోమయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు,రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ దామరచర్ల మండలంలోని ప్రభుత్వ భూములను సర్వేలను నిర్వహించి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వారికి వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో రైతాంగాన్ని సమీకరించి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్,సీనియర్ నాయకులు పాపా నాయక్,కోటిరెడ్డి,భైరం దయానంద్,ఎర్ర నాయక్,ఖాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

యెల్లమ్మ టెంపుల్ దగ్గర మల్లికార్జున మినీ

ఫంక్షన్ హాల్ లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల అరెస్టు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణంలోని ఈరోజు అనగా 10.న రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న వి. సంతోష్ కుమార్, ఎస్ఐ యెల్లమ్మ టెంపుల్ వద్ద ఉన్న ఫంక్షన్ హాళ్లు చెక్ చేస్తుండగా, మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్ లో 6 వ్యక్తులు పేకాట ఆడుతుండగా, ఎస్ఐ వారి సిబ్బంది తో కలిసి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వివరాలు 1. పాండు 2. మల్లేశ్ 3. ప్రశాంత్ 4. వెంకటేష్ 5. లక్ష్మణ్ 6. నర్సింగరావ్ వీరి వద్దనుండి 23,610/- రూపాయలు మరియు 2 సెట్ల పేక ముక్కలు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనపర్చుకొని వారి మీద కేసు నమోదు చేసి, పోలీసు స్టేషన్ కు తరలించడమైనదని సంతోష్ కుమార్ ఎస్ఐ తెలిపినారు.

నూతన ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ ఎన్నిక

జన సముద్రం జిల్లా ప్రతినిధి:జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ భువనగిరి (రిజిస్టర్ నెంబర్ 249/2023నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కమిటీకి గౌరవ అధ్యక్షులుగా పోతన ప్రమోద్ కుమార్, అధ్యక్షులుగా గాయపాక పరమేశ్వర్, ఉపాధ్యక్షులుగా తూముకుంట వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి సంతోష్ కుమార్, కార్యదర్శిగా కట్ల కిషన్, కోశాధికారిగా పాదం రమేష్ ఎన్నుకోబడినారు.

తంగళ్ళపల్లి లో జిల్లా అడిషనల్ కలెక్టర్

ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ కై ఏర్పాట్ల పరిశీలన

జనసముద్రం న్యూస్ కోహెడ, అక్టోబర్ 10:(కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంతంగళ్లపల్లి గ్రామంలో గురువారం సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ పింగళి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. దాదాపు 17 ఎకరాలలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల కొరకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమము ఉన్న సందర్భంగా సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. మండలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీ మేరకు ఈ పాఠశాల మంజూరీ చేయించారు. ఈ మేరకు తంగళ్లపల్లి గ్రామములో అనుకూలముగానున్న 17 ఎకరాల భూమిని కేటాయించడం పాఠశాల ఏర్పాటు అనువైనదిగా ఉందా లేదా విషయన్ని అడిషనల్ కలెక్టర్ పింగళి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. భూమి పూజా కార్యక్రమానికి తీసుకోవాలిసిన అన్ని చర్యలను ఆయన అధికారులతో కలిసి పరిశీలన చేశారు. శుక్రవారం రోజు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా శంకు స్థాపన కార్యక్రమము జరగనున్నది. అడిషనల్ కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

జన సముద్రం న్యూస్ మేడ్చల్

మల్కాజ్గిరి కీసర మండలం గ్రామాలలో అందరూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ప్రతీక తెలంగాణ ఆడపడుచులు తొమ్మిదవ రోజు సద్దల బతుకమ్మ తీ రోక్క పువ్వులతో బతుకమ్మ లు అందంగా అలంకరించి మంచి మంచి బతుకమ్మ పాటలతో ఆడుతూ మహిళలు యువతులు అందరు కూడా కలిసికట్టుగా ఒకే చోట బతుకమ్మలు ఏర్పాటు చేసి ఆటపాటలతో ఆడడం జరిగినది ముగింపు వేడుకలు చాలా సంతోషంగా తీరొక్క ప్రసాదము ఒకరికొకరు పంచుకుంటూ సంతోషాలు వెలిబుచ్చు కోవడం జరిగినది